జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం 19 జూన్ 2026 ◆ పేజీలు : 8

# పిల్లల భద్రత, సంరక్షణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- బాలల అభిప్రాయాల ఆధారంగా ఏకీకృత సంరక్షణ వ్యవస్థ రూపకల్పనకు ఆదేశాలు



**మహబూబ్‌నగర్, జూన్ 18 (ప్రజాజ్యోతి బ్యూరో)** జిల్లాలో పిల్లల భద్రత, సంరక్షణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) రూపొందించాలని జిల్లా కలెక్టర్

మిగతా 2 లో...



# వన మహోత్సవంలో మొక్కలు నాటిన కలెక్టర్

- సీఎం వన మహోత్సవ కార్యక్రమాన్ని వర్చువల్ ద్వారా వీక్షించిన కలెక్టర్, ఫారెస్ట్ అధికారులు.

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 18 ప్రజాజ్యోతి:** వన మహోత్సవంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల అటవీ శాఖ కార్యాలయ ఆవరణ లో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక మొక్కలు నాటారు. అంతకు ముందు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ అర్బన్ ఏకో పార్క్ లో ప్రారంభించిన వన మహోత్సవ కార్యక్రమాన్నివర్చువల్ ద్వారా కలెక్టర్, జిల్లా అధికారులు, ఫారెస్ట్ అధికారులు వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.... జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన మొక్కల లక్ష్యాలను చేరుకోవాలని పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లాలో శాఖల వారీగా వన మహోత్సవం లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, మొక్కల లక్ష్యం పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. నాటిన మొక్కల పెంపకం సంరక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ట్రీ గార్డ్, రక్షణ ఏర్పాట్లు చేయాలని, సమయానికి నీరు అందించాలని, ఎవెన్యూ ప్లాంటేషన్, మంకీ ఫుడ్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి పండ్ల మొక్కలను నాటాలని, ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో డిమాండ్ కు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టి వెంటనే అందించాలని, సూచించారు. ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి గణేష్, డిఆర్డిఓ వెంకట్ రాములు, డీ పీ ఆర్ వో రషీద్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, సింగారం గ్రామ సర్పంచి నాగిరెడ్డి, ఫారెస్ట్ రేంజర్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.



# ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



- ప్రతి వారం హోటళ్లు,బేకరీల తనిఖీ చేయాలి
- ఆహార వ్యాపార సంస్థలు భద్రత ప్రమాణాలు పాటించాలి
- ఫుడ్ సేఫ్టీ సమీక్షలో కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ : జూన్ 18 (ప్రజాజ్యోతి )** నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహార పదార్థాలు అందేలా ఆహార భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీలతను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధ్యక్షత వహించి జిల్లాలో ఆహార భద్రత పరిస్థితులు ,తనిఖీల పురోగతి,ఆహార నమూనాల సేకరణ,నిబంధనల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమైన అంశమని, ఆహార పదార్థాల నిల్వ. వాటి తయారీ,విక్రయ ప్రక్రియల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, జిల్లాలోని హోటళ్లు,రెస్టారెంట్లు, బేకరీలు,స్వీట్స్ తయారీ కేంద్రాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు

మిగతా 2 లో...

# వ్యాపార సంస్థల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు భద్రతకు అత్యంత కీలకం

- పోలీస్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం ద్వారా వేగవంతమైన స్పందన సాధ్యం : జిల్లా ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజాజ్యోతి బ్యూరో) :** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి వ్యాపార సంస్థ, షాపింగ్ కాంప్లెక్స్, గోదాం, వాణిజ్య సముదాయాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరంగా మారిందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు.గురువారం మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓం కన్వెన్షన్ హాల్‌లో రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో వ్యాపారవేత్తలకు సీసీటీవీ కెమెరాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా

మిగతా 2 లో...

# బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు సంకల్పం తీసుకుందాం

- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక



**నారాయణపేట ప్రతినిధి జూన్ 18 ప్రజాజ్యోతి:** నారాయణ పేటను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నేటి నుంచి సంకల్పం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. జిల్లా అంటే అందమైన రోడ్లు, సుందరమైన భవనాలే కాదని, జిల్లాలో అక్షరాస్యత, బాలల హక్కులు, మహిళా చట్టాలు, సంపూర్ణంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్స్‌లో జిల్లా మహిళాభివృద్ధి – శిశు సంక్షేమ సంక్షేమ శాఖ/ బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం 2006 , లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం 2012 పై

మిగతా 2 లో...

## వ్యాపార సంస్థల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు భద్రతకు అత్యంత కీలకం



(మొదటి పేజీ తరువాయి...)

హాజరైన ఎస్పీ మాట్లాడారు. సీసీటీవీ కెమెరాలు నేరాల నివారణలో, నేరస్తులను గుర్తించడంలో, అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె తెలిపారు. వ్యాపార సంస్థల్లో నాణ్యమైన కెమెరాలను సరైన స్టోరేజ్ సామర్థ్యంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వ్యాపారవేత్తలు తమ సీసీటీవీ వ్యవస్థలను మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేసుకోవచ్చని తెలిపారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు వేగంగా స్పందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో కూడా అనుసంధానం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నగదు లావాదేవీలు జరిగే ప్రదేశాలు, ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు వంటి కీలక ప్రాంతాల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యాపార సంస్థల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్తలు సీసీటీవీ అనుసంధానం, సాంకేతిక సదుపాయాలపై తమ అభిప్రాయాలు, సూచనలను ఎస్పీకి తెలియజేశారు. పోలీస్ శాఖ చేపడుతున్న భద్రతా చర్యలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్, రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, వ్యాపారవేత్తలు, వివిధ సంస్థల యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)



,కూల్‌డ్రింక్స్ విక్రయ కేంద్రాలు, ఆహార వ్యా పార సంస్థలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని,ప్రతి వారం హోటళ్లు, బేకరీలను తనిఖీ చేసి ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపించాలని ,నమూనాల పరీక్షల్లో నాణ్యత లోపాలు, కల్తీ లేదా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లయితే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార భద్రతా ప్రమాణాలను పాటించకుండా పరిశుభ్రత లేని వాతావరణంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న హోటళ్లు,బేకరీలపై ప్రత్యేక నిఘాను ఉంచాలని, వంటశాలలు,ఆహార నిల్వ గదులు,తాగునీటి సదుపాయాలు,పదార్థాల నిల్వ విధానాలు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను తనిఖీల్లో తప్పనిసరిగా పరిశీలించాలని, గడువు ముగిసిన ఆహార పదార్థాలు,నాసిరకం నూనెలు, ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలను గుర్తించినట్లయితే వెంటనే కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI) నిబంధనలను పాటించాలని,చెల్లుబాటు అయ్యే లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు కలిగి ఉండాలని,లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్న వ్యాపార సంస్థలను గుర్తించి తగిన చర్యలు తీసుకొని వినియోగదారులలో కూడా ఆహార భద్రతపై అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టి ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తయారీ,గడువు తేదీలను నాణ్యతను పరిశీలించేలా ప్రజలకు సూచనలు అందించాలని,ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆహార భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి వారం తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించి ప్రతి వారం సమీక్షలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన ఆహార వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని శ్రీలత, జిల్లా విద్యా శాఖ అధికారి ఏ.రమేష్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిని దమయంతి,ఆరోగ్య శాఖ అధికారి పాల్గొన్నారు.

## పిల్లల భద్రత, సంరక్షణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం

(మొదటి పేజీ తరువాయి...)

గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత ఏడాది నవంబర్ 21న ప్రపంచ పిల్లల సంరక్షణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించిన 'లిసన్ టు చిల్డ్రన్' సర్వేలో వెలుగులోకి వచ్చిన అంశాల ఆధారంగా అన్ని శాఖల భాగస్వామ్యంతో ఏకీకృత బాలల సంరక్షణ వ్యవస్థ ను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా డీఆర్‌డీఏ, పోలీసు, విద్య, వైద్య, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలు తమ పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సమాజంలో 30 నుంచి 40 శాతం జనాభా పిల్లలేనని, అయితే అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా పెద్దల అవసరాల చుట్టూనే తిరుగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లల అవసరాలు, వారి భద్రత, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి పిల్లల రక్షణకు తొలి వేదికగా తీర్చిదిద్దాలని సూచించారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు వంటి అంశాలు సంబంధిత శాఖల దృష్టికి వస్తున్నప్పటికీ, అంగన్‌వాడీ స్థాయిలో సమాచారం అందడం లేదని, ఇది పిల్లలు మరియు అంగన్‌వాడీ సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ లోపాన్ని సూచిస్తోందన్నారు. పిల్లలు తమ సమస్యలను ముందుగా అంగన్‌వాడీ టీచర్లతో పంచుకునే వాతావరణం ఏర్పడాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ఎక్కువ దృష్టి సారిస్తున్నప్పటికీ, పిల్లల భద్రత, రక్షణ అంశాలకు తగిన ప్రాధాన్యం లభించడం లేదన్నారు. కుటుంబ సమస్యలు, గృహహింస, వేధింపుల కారణంగా అనేక మంది పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇది వారిని తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ పరిస్థితులకు సమాజం మొత్తం బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో బాలల భద్రతను అంతర్భాగంగా పరిగణించాలని కలెక్టర్ సూచించారు. రహదారులు, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కూడా పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారి ఇందిర మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, వాష్ రూమ్‌లు, పరిశుభ్రత వంటి అంశాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. యునిసెఫ్ ప్రతినిధి ఫిలిప్ మాట్లాడుతూ, బాలల సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పిల్లల అభిప్రాయాలను తెలుసుకోవడం లక్ష్యంగా గత ఏడాది నవంబర్ 21న 1,268 మంది పిల్లలతో ప్రత్యేక సర్వే నిర్వహించినట్లు తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన పిల్లల అభిప్రాయాలను సేకరించినట్లు చెప్పారు. పిల్లలను సంతోషంగా ఉంచే అంశా లు, వారికి భద్రత కలిగించే వాతావరణం, సురక్షిత మరియు అసురక్షిత ప్రాంతాలు, వేధింపులు, హింస, కుటుంబ సమస్యలు, బ్యాడ్ టచ్, ర్యాగిం గ్ వంటి అంశాలపై సర్వేలో సమాచారం సేకరించినట్లు వివరించారు. పిల్లలు మెరుగైన రవాణా సదుపాయాలు, ఆట స్థలాలు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఆరోగ్య సేవలు, పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కోరుతున్నట్లు వెల్లడైందన్నారు. బాలికల్లో అధిక శాతం మంది పోలీసు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి రక్షణ చర్యలను కోరినట్లు తెలిపారు. సర్వేలో వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని మహబూబ్‌నగర్ జిల్లాను బాలల సంరక్షణ వ్యవస్థ అభివృద్ధిలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఫిలిప్ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారి ఇందిర, యునిసెఫ్ ప్రతినిధి ఫిలిప్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు సంకల్పం తీసుకుందాం





(మొదటి పేజీ తరువాయి...)

నారాయణపేట ఐ సీ డీ ఎస్ ప్రాజెక్టు పరిధిలోని బాలల సంరక్షణ కమిటీ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నా భవిష్యత్తు – నా సంకల్పం అనే నినాదంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం సాదారణమైనది కాదని, ఇక నుంచి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మనం వేసే ప్రతీ అడుగు ఆడపిల్లందరూ చదువుకోవాలని, పెళ్ళీడు వచ్చాకే వివాహం చేసుకునేలా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడమే అని ఆమె స్పష్టం చేశారు. బాల్య వివాహాలు ఎక్కువ జరిగే జిల్లాగా మన జిల్లాకు పేరుందని, మనం సంకల్పించుకుంటే ఆ పేరును చెరిపేయవచ్చని అన్నారు. ఒకప్పుడు వితంతుల పెళ్లిళ్లు ఆశ్చర్యం కలిగించేలా ఉండేవని, కానీ ఇప్పుడు సాధారణం అయ్యాయని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన వాళ్లందరూ బాల్య వివాహాలను నిరోధించే అధికారం ఉన్న వాళ్లే నని, న్యాయ, చట్ట పరంగా ప్రోహిబిషన్ అధికారులు అని అన్నారు. బాల్య వివాహాలను జరగక ముందే ఆపాలని, సమాచారం ఇవ్వాలన్నారు. ఒకవేళ బాల్య వివాహం జరిగిన విషయం చెప్పక పోయినా, బాల్య వివాహాన్ని ప్రోత్సహించినా.. రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నేటికి ఇంకా చాలా గ్రామాల్లో ప్రజలకు బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి తెలియదని, ఇకపై అన్ని గ్రామాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఇది మొదటి కార్యక్రమం అని, జిల్లా అంతటా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. ఇక పై ఎక్కడైనా బాల్య వివాహం జరిగినట్లు రుజువైతే సంబంధిత క్షేత్ర స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో సర్పంచులు కూడా బాల్య వివాహాలను అరికట్టాలనీ ఆమె సూచించారు. జిల్లాలో ఈ సంవత్సరం ఏ గ్రామంలో అయితే ఒక్క బాల్య వివాహం జరగకుండా అడ్డుకున్న, అరికట్టిన సర్పంచులకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ సర్పంచి గా అవార్డు ఇప్పిస్తానని కలెక్టర్ సమావేశంలో ప్రకటించారు. బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా విద్యా శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో డ్రాఫ్ అవుట్ పిల్లలు లేకుండా చూడాలని, అవసరమైతే ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అయినా చదివించాలని, ఈ సంవత్సరం జిల్లాలో బాల్య వివాహాల సంఖ్య జీరో గా డిక్లేర్ చేసి రాష్ట్రస్థాయిలో మన జిల్లా బాల్య వివాహ రహిత జిల్లాగా రికార్డు పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ.. బాల్య వివాహం నేరమని, 2006 లోనే చట్టం వచ్చిందని, చట్టం అమలులోకి వచ్చి ఇరవై ఏళ్ళు అవుతున్నా.. నెలకో కేసు నమోదు కావడం దురదృష్టకరం అన్నారు. సంప్రదాయ మార్పు రాక పోతే చట్టాలున్నా వృధా అని అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేస్తున్నారని, ఆడపిల్ల ను వేరే ఇంటికి తొందరగా పంపించాలనే ఆలోచన ధోరణి తల్లిదండ్రులలో మారాలని ఎస్పీ తెలిపారు. డ్రాఫ్ అవుట్ అయిన ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేస్తున్నారని, అందుకే డ్రాఫ్ అవుట్ పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని ఆయన సూచించారు. నిరుపేదలైన తల్లిదండ్రులకు ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ మిషన్ మోడ్ లో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ సలహాదారు డేవిడ్ రాజ్ (WCD విభాగం మరియు నల్సార్ విశ్వవిద్యాలయం) బాల్య వివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం గురించి అధికారులు, ప్రజాప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ వెంకట్ రాములు, ఆర్డిఓ రమేష్, డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, సీడబ్లుసీ చైర్మన్ అశోక్ కుమార్,డీసీపీవో కరిష్మా, సీ డబ్ల్యు సీ కమిటీ సభ్యులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, ఎంపీ ఓలు, ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీ సీ పీ సీ లు, డీ సీ పీ వో బృందం, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను వేగంగా పూర్తి చేయాలి

- సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పర్యవే క్షణ చేయాలి
- వసతి గృహాలలో పరి శుభ్రత పాటించాలి
- విద్యార్థులకు నాణ్య మైన భోజనం ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ 18 జూన్ (ప్రజా జ్యోతి):** సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేవిధంగా అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో విస్తృత పర్యటన నిర్వహించారు.ఈ పర్యటనలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు,బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలన అనంతరం అభివృద్ధి పనులపైఅధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో అందేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేసి సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి నిర్మాణంలో ఉన్న గృహాలను సందర్శించిన కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణ స్థితిగతులు,ప్రభుత్వ సహాయం అందుతున్న తీరు,ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీసిన కలెక్టర్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించి నిర్మాణాలను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ చేరవేయడంకోసం అధికారులు బాధ్యతని వహించి ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను వెంటనే ప రిష్కరించాల న్నారు. ముఖ్యంగా గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేసి లబ్ధిదారులకు సకాలంలో గృహ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.వెల్దండ గ్రామానికి చెందినదివ్యాంగుడైన ఉడుత జంగయ్యకు ఇందిరమ్మ ఇల్లు సదరం ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ యాదమ్మ జిల్లా కలెక్టర్‌ను కోరగా స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ నిబంధన మేరకు చర్యలు చేపట్టి జంగయ్యకు ఇందిరమ్మ ఇల్లు, సదరం ధ్రువ పత్రం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి అక్కడి వసతులు,పరిశుభ్రతవిద్యార్థుల సౌకర్యాలు,భోజన నాణ్యత తదితర అంశాలపై ఆరా తీసారు. వసతి గృహం భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని,విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కలెక్టర్ను కోరగా స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని,విద్యార్థుల అవసరాలు, భద్రతను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం,మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టి వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండరాదన్నారు. మండలంలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేయాలని సమస్యల పరిష్కారంలో అధికారులు అందుబాటులో ఉండిప్రభుత్వ లక్ష్య సాధనలో పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ కృష్ణ,తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో కృష్ణ,ఎంఈవో చంద్రుడు నాయక్,సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్,పెద్దాపూర్ సర్పంచ్ కేశమల్ల అనూష,అధికారులు,ఆయా గ్రామ పంచాయతీ ప్రతినిధులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు పీఐబీ 'వార్తాలాప్' మీడియా వర్క్ షాప్

## పాత్రికేయులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, కృత్రిమ మేధ వినియోగంపై అవగాహన

**మహబూబ్ నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, పాత్రికేయ రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంపై శిక్షణ అందించేందుకు భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా సమాచార కేంద్రం (పీఐబీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో 'వార్తాలాప్ – మీడియా వర్క్ షాప్' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం జూన్ 19న ఉదయం 10 గంటలకు మహబూబ్ నగర్ పట్టణం లోని హిమాలయ బ్యాంక్వెట్ హాల్ లో జరగనుంది. వర్క్ షాప్ తో పాటు కృత్రిమ మేధపై ప్రత్యేక సదస్సును కూడా నిర్వహించనున్నారు.కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి కే అరుణ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు చేరువ చేసే విధానం, మీడియా రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం వంటి అంశాలపై నిపుణులు ప్రసంగించనున్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఐబీ హైదరాబాద్ అదనపు మహానిర్దేశకురాలు శృతి పాటిల్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం పీఐబీ హైదరాబాద్ మీడియా, కమ్యూనికేషన్ అధికారి వి. గాయత్రిని సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం

- అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి : మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, జూన్ 18 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లులేని పేద కుటుంబాల సొంతింటి కలను నిజం చేస్తోందని ఎమ్మెల్యే గవినోల్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం అడ్డాకుల మండల పరిధిలోని సుంకరామాయపల్లి గ్రామంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, పూనకల్ గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే రాంచంద్రాపురం, శాఖాపూర్, అడ్డాకుల గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాల్లో మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పెద్ద కొడుకులా ముందుండి బాధ్యతలు తీసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, సామాన్య ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మధుసూదన్ రెడ్డి అన్నారు. ఇల్లు లేనివారికి ఆశ్రయం, పేద కుటుంబాలకు ఆత్మగౌరవం కల్పించే పథకంగా ఇందిరమ్మ ఇళ్లు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల గ్రామ సర్పంచ్ దశరథ రెడ్డి, వార్డు సభ్యులు సంధ్యారాణి, కిట్టు, రాఘవేంద్ర, నాయకులు విజయమోహన్ రెడ్డి, మేఘనాథ్, ప్రేమ్, మండల అధ్యక్షుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

- మొక్కల సంరక్షణపై ప్రజలలో అవగాహన పెంచాలి
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ 18 జూన్ (ప్రజా జ్యోతి )** వన మహోత్సవానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్,వెల్దండ గ్రామాలలో కలెక్టర్ పర్యటించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించారు.ఈసందర్భంగా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల యొక్క పురోగతిని సమీక్షించి,ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో చర్చించారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీని సందర్శించి మొక్కలపెంపకం,వాటి సంరక్షణ,నిర్వహణ విధానాలను పరిశీలించి నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.మొక్కల నాణ్యత,నీటి వసతి,సంరక్షణ చర్యలు,పంపిణీ విధానంపై అరా తీసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంలో నర్సరీల పాత్ర అత్యంత కీలకమైనదని,పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల అందాన్ని పెంచడంలో మొక్కల పెంపకం చాలా ముఖ్యమని,నాణ్యమైన మొక్కల ఉత్పత్తి,వాటి రక్షణ,సరైన సమయంలో మొక్కల పంపిణీ తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు.నర్సరీలో ప్రస్తుతం సుమారు 3,500 మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని అధికారులు వివరించగా స్పందించిన కలెక్టర్ త్వరలో చెపట్టనున్న వన మహోత్సవంకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామాలలో విస్తృత స్థాయిలో మొక్కల నాటకం చేపట్టి,గ్రామాలు పచ్చదనంతో కళకళలాడేలా చర్యలు తీసుకోవాలని,పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి నాటిన మొక్కలు జీవించేలా వాటి సంరక్షణపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాలని,మొక్కలు నాటడమే కాకుండా వాటిని రక్షించడం కూడా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి,కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ కృష్ణ,వెల్దండ తహసీల్దార్ కార్తీక్ కుమార్,ఎంపీడీవో కృష్ణయ్య,ఎంఈవో చంద్రుడు నాయక్,వెల్దండ సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్,పెద్దాపూర్ సర్పంచ్ కేశమల్ల అనూష,వివిధ శాఖల అధికారులు,మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామపంచాయతీల ప్రతినిధులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాలల ఆరోగ్య పరిరక్షణకు ఆర్‌బీఎస్‌కే సేవలు సమర్థవంతంగా అమలు చేయాలి

- - అవసరమైన పిల్లలకు మెరుగైన వైద్యం, శస్త్రచికిత్సలు అందించాలి : డీఎంహెచ్‌వో డా. ఏ. శ్రీనివాసులు

**మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** జిల్లాలో బాలల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రీయ బాల్య స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) రామయ్య బౌలిలో ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, ఏఎన్‌ఎంలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. "నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు" అని పేర్కొన్న ఆయన, జిల్లాలోని 932 ప్రభుత్వ పాఠశాలలు, 1,255 అంగన్‌వాడీ కేంద్రాలు, 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 7 ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా మొత్తం 2,26,647 మంది బాలబాలికలకు ప్రణాళికాబద్ధంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన పిల్లలకు అవసరమైన చికిత్సలు అందించడంతో పాటు, మెరుగైన వైద్యం అవసరమైన వారిని పైస్థాయి ఆసుపత్రులకు తరలించి చికిత్సలు చేయించాలని ఆదేశించారు.శస్త్రచికిత్సలు అవసరమైన పిల్లలకు ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు జిల్లాలో 52 మంది పిల్లలకు వివిధ ఆరోగ్య సమస్యలపై శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. స్టాప్ డయేరియా కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు వంటి ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో కూడా ఆర్‌బీఎస్‌కే సిబ్బంది చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో డా. ఎన్. శైలజ, డా. రాజు, డా. పులి విద్య, డా. విజయ్, డా. ప్రవీణ్, హన్మంతు, సీతారామ్ గౌడ్, సుభాష్ చంద్రబోస్‌తో పాటు జిల్లాలోని ఆర్‌బీఎస్‌కే వైద్యులు, ఫార్మసిస్టులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



# యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

- రైతులు యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలి
- ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి
- యూరియా పంపిణీలో సులభతర సేవలే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్





**నాగర్ కర్నూల్ : జూన్ 18 (ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లాలో రైతులకు యూరియా పంపిణీలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు, ఎరువుల కోసం పడే ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యూరియా బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో యూరియా సేవలను నేటి నుండి ప్రారంభించడం జరిగిందని,రైతులు ఇకపై నేరుగా మొబైల్ ఫోన్ ద్వారా యూరియా బుక్ చేసుకునే అవకాశముందని కలెక్టర్ హేమం కేశవ్ పాటీల్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ భవనంలో హాకా,ఆగ్రోస్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,క్రిమి సంహారక మందుల విక్రయ కేంద్రాల డీలర్లతో యూరియా పంపిణీ, యూరియా నిల్వలు,యాప్ ఆధారిత బుకింగ్ విధానం తదితర అంశాలపై నిర్వహించిన సమీక్షసమావేశంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి,కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డియూరియా బుకింగ్ యాప్‌ను అధికారికంగా ప్రారంభించి యాప్ పనితీరు,రైతులకు అందించే సేవలు,బుకింగ్ విధానం గురించి అధికారులతో సమీక్షించి ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు యాప్ విని యోగంపై పూర్తి అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు,డీలర్లు,సహకార సంఘాల ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని యూరియా బుకింగ్ ప్రక్రియను రైతులకు సులభంగా వివరించి, ప్రతిరైతు సాంకేతిక సేవల్ని వినియోగించుకునేలా సహకరించాలని ప్రారంభ దశలో కొన్నిసాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నప్పటికీ, వాటిని అధిగమిస్తూ సేవలను విజయవంతంగా అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం రైతులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే యూరియా నిల్వలను సిద్ధం చేసిందని జిల్లాలో యూరియా కొరత లేకుండా పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా యూరియా సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు కొరత రాకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,అవసరమైన మేరకు యూరియాను సమకూర్చి రైతుల అవసరాలను తీర్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ జరగ డం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రస్తుతం జిల్లాలో సుమారు 32 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉందని,రైతుల అవసరాలకు అనుగుణంగా సకాలంలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులకు ప్రాధాన్యతనిస్తూ,వారికి ఎరువులు సులభంగా అందే విధంగా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. యాప్ ద్వారా రైతులు తమ అవసరానికి అనుగుణంగా యూరియాను ముందుగానే బుక్ చేసుకోవచ్చని, దీంతో ఎరువుల కోసం డీలర్ల వద్ద పడిగాపులు కాయాల్సిన అవసరం తగ్గుతుందని,యాప్ ద్వారా నమోదైన వివరాల ఆధారంగా యూరియా పంపిణీ చేపట్టడంవల్ల పారదర్శకత పెరగడంతో పాటు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు కూడా అడ్డుకట్ట పడుతుందని,జిల్లాలో యూరియా పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు డిజిటల్ విధానాలను అమలు చేస్తున్నామని,రైతులు యాప్‌ను సద్వినియోగం చేసుకొని ముందస్తుగా యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,జిల్లా సహకార అధికారి రఘునాథ్ రావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అశోక్, హర్షవర్ధన్,మండల వ్యవసాయాధికారులు,హాకా, ఆగ్రోస్ ప్రతినిధులు,సంఘాల అధికారులు,డీలర్లు పాల్గొన్నారు.

## కొప్పునూరు 116 ఎకరాల భూసేకరణను అడ్డుకుంటామన్న బీఎస్పీ

- జీవో-99 రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం
- ప్రజల భూముల్లో పారిశ్రామిక పార్కు వద్దు.. ప్రభుత్వ భూముల్లోనే ఏర్పాటు చేయాలి
- రికార్డుల ట్యాంపరింగ్‌పై విచారణ జరిపి బాధ్యులను జైలుకు పంపాలి: బీఎస్పీ నాయకులు మునిస్వామి



**చిన్నంబావి, జూన్ 18 (ప్రజాజ్యోతి)** కొప్పునూరు గ్రామ ప్రజల పేరుమీద ఉన్న 116 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్కు కోసం భూసేకరణ చేయాలనే ప్రభుత్వ నిర్ణయంపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజల హక్కులను కాలరాస్తూ భూసేకరణకు పాల్పడితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి అడ్డుకుంటామని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మునిస్వామి హెచ్చరించారు.చిన్నంబావి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 80 ఏళ్లుగా పెద్దనట్టు భూమి కొప్పునూర్ గ్రామ ప్రజల పేరుమీదే కొనసాగుతోందని తెలిపారు. అయితే నాలుగేళ్ల క్రితం కొందరు వ్యక్తులు రెవెన్యూ రికార్డులను ట్యాంపరింగ్ చేసి భూమిని తమ పేర్లపై ఉన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించారని ఆరోపించారు. ఈ అంశంపై గ్రామస్థులు నాలుగేళ్లుగా పోరాటం చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.అభివృద్ధికి వ్యతిరేకం కాదు.బీఎస్పీ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, నిజంగా ప్రాంత అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమైతే ప్రభుత్వ భూముల్లోనే పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల భూములను బలవంతంగా తీసుకోవడం సమంజసం కాదన్నారు.నిరుపేదలకు భూముల పంపిణీ చేయాలికొప్పునూర్ గ్రామంలో సెంటు భూమి కూడా లేని అనేక నిరుపేద కుటుంబాలు ఉన్నాయని, ప్రజల పేరుమీద ఉన్న ఈ 116 ఎకరాల భూమిని అర్హులైన పేదలకు ఎకరం చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.రికార్డుల మార్పిడిపై విచారణ జరపాలి మంత్రి జూపల్లి కృష్ణారావు తన కేబినెట్ హోదాను ఉపయోగించి రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. భూమి రికార్డులను అక్రమంగా మార్చిన వారిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు పంపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీఎస్పీ నాయకుల పాల్గొనడం ఈ సమావేశంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, ప్రధాన కార్యదర్శి కేతపల్లి అంజి, కోశాధికారి ప్రశాంత్, సీనియర్ నాయకులు విధాత, మధు, పెంట్లవెల్లి మండలాధ్యక్షుడు బంకలి లక్ష్మణ్, మధుబాబు, ప్రకాష్, జస్వంత్, కిరణ్ పాల్గొన్నారు.

## ఈ నెల 20న,జాతీయ మెగా లోక్ అదాలత్

- లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం
- జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్

**నాగర్ కర్నూల్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** ఈ నెల 20న,దేశ వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ అన్నారు.న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భారత ప్రభుత్వం ఈ నెల 20న,ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందని,చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లాలో నమోదైన డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ కేసులు,ఈ పెట్టీ కేసులు,చిన్న కేసులు,ట్రాఫిక్ చలాన్లు,మైనర్ క్రిమినల్ కేసులు,సివిల్ డిస్ప్యూట్ వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని,న్యాయస్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చని అంతేకాకుండా ఇది శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో తమ సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని,కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## పోలీస్ కుటుంబాలకు విడో కార్పస్ ఫండ్ అందజేసిన జిల్లా ఎస్పీ





**నాగర్ కర్నూల్, జూన్ 18(ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ ఎస్పీ కార్యాలయంలోగురువారం జరిగిన ఓ కార్యక్రమంలో పోలీస్ ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఎస్.బాలయ్య కానిస్టేబుల్ ఈగలపెంట,ఏ.ఎస్.ఐ శ్రీనివాసులు ఏఎస్ఐ లింగాల,మహేందర్ పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించిన కుటుంబాలకు తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ నుంచి అందించబడిన 99,800 రూపాయల చెక్కులను వారి కుటుంబీకులకు ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ అందజేశారు.కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి ఎన్.వెంకటేశ్వర్లు,ఏవో కృష్ణయ్య, జిల్లా పోలీస్ కో-ఆర్డినేటర్ గోలి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మళ్లీ బలపడుతున్న ఎండలు..!

- పగటి ఉష్ణోగ్రత పెరుగుతుండటంతో ఉక్కపోత
- మూడు రోజులుగా చినుకు జాడే కరువైన వైనం



**చిన్నంబావి, జూన్ 18 (ప్రజాజ్యోతి)** ఎండ తీవ్రత మళ్లీ పెరుగుతోం ది. పగటి ఉష్ణో గ్రతలు క్రమేనా పెరిగిపోయి దాదాపు 40 డిగ్రీల సెల్సియ సకు చేరుకుంటోంది. రుతుప వనాల ప్రవేశంలో ఇటీవల నాలుగై దు సార్లు ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు పడగా వాతావరణం చల్లబడుతోందని అనుకున్న క్రమంలో గత మూడు రోజులుగా చినుకు జాడే లేకపోగా ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగిపోతుండటంతో ఉక్కపోతలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఉదయం 10 గంటలు దాటితే బయటకు వెళ్లాలంటే జంకే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎల్నిలో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉంటాయని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేసినట్టుగానే వాతావరణంలో మార్పులు చోటు చేసుకొంటున్నాయి. రైతులు ఇప్పటికే సేద్యం పనులు ప్రారంభించగా మంచి పదునైన వర్షాలు కురిస్తే మొక్కజొన్న సాగుకు సిద్ధమవుతున్నారు. అయితే ఎండలు మళ్లీ పెరిగిపోయి వర్షాలు జాడే లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా ఆర్ఏఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

- శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అత్యున్నత ప్రాధాన్యత : జిల్లా ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో )** : మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) బలగాలతో కలిసి భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి పాల్గొని బలగాలను సమీక్షించారు. ఫ్లాగ్ మార్చ్ ఓల్డ్ డీఈవో కార్యాలయం, రైల్వే స్టేషన్, ఎర్ర సత్యం క్రాస్ రోడ్, బోయపల్లి గేట్, తెలంగాణ చౌరస్తా, న్యూ బస్ స్టాండ్, మల్లికార్జున చౌరస్తా తదితర ప్రధాన ప్రాంతాల గుండా సాగింది. ప్రజా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా నిఘా కొనసాగిస్తున్నారనే భరోసాను ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో జీవించేలా జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడమే ఫ్లాగ్ మార్చ్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్పీ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తోందని, ప్రజల సహకారం పోలీసులకు ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్, ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, ఆర్ఏఎఫ్ సిబ్బంది, పోలీసు అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ తగాదా ఘర్షణ నిందితులకు 6 నెలల జైలు

- 18,000 జరిమాన విధించిన న్యాయమూర్తి
- పోలీసు ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు శిక్ష
- అధికారులను,పిపి,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్ జూన్ 18 (ప్రజా జ్యోతి):** పెంట్లవెల్లి పోలీస్ స్టేషన్లలో నమోదైన ఒక కేసులో భూ తగాదా విషయంలో గొడవపడి తీవ్ర గాయం చేసినందుకు నిందితులకు ఏ1కు 6 నెలల జైలు శిక్ష మరియు ఏ-2,ఏ-3 ఒక్కొక్కరికి 6,000 ఫైన్ విధిస్తూ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి ఆర్. శరణ్య గురువారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలిపారు.ఎస్పీ తెలిపిన కేసు వివరాలు పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామానికి చెందిన బీరయ్య మరియు అతని సోదరులకు చెందిన పొలంలో అదే గ్రామానికి చెందిన నిందితులు ఏ-1.బాలస్వామి కుమారులు ఏ-2 కురుమయ్య,ఏ-3 రాముడు జెసిబి సహాయంతో బీరయ్య గట్టుకు అనుకొని గుంతలు తవ్వడం ప్రారంభించగా ఇది గమనించిన వారు మా పొలంలో గుంత ఎందుకు తవ్వుతున్నారు అని ప్రశ్నించగా బాలస్వామి మరియు అతని కుమారులు వారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.సంఘటనపై ఫిర్యాదు అందుకున్న పెంట్లవెల్లి ఎస్సై U/s 447,326 r/w 35 IPC కింద కేసులను నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి విచారణ అనంతరం నిందితులపై ఛార్జ్ షీట్ దాఖలు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు.ఈ కేసులో దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారి పెంట్లవెల్లి ఎస్ఐ శివశంకర్, ప్రస్తుత పెంట్లవల్లి ఎస్ఐ పవన్ కుమార్,పి.పి శిరీష,కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ అభిషేక్ రెడ్డి,కోర్టు కానిస్టేబుల్ హనుమంతులను జిల్లా ఎస్పీ అభినందిచారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం



**మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “నషాముక్త్ భారత్ అభియాన్ – వికసిత్ భారత్ కి పహచాన్” కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి 26 వరకు జిల్లాలో నషా ముక్త్ సప్తాహ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ “నషాముక్త్ భారత్ అభియాన్ – వికసిత్ భారత్ కి పహచాన్” పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజం తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు మరియు సామాన్య ప్రజలు చురుకుగా భాగస్వామ్యం కావాలని కోరారు. జిల్లాలో నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని నషాముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయడంతో పాటు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా సంక్షేమ అధికారి ఎస్. జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట – అంగన్‌వాడి బాటతో చిన్నారుల భవిష్యత్తుకు బాటలు



**మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అమ్మ మాట – అంగన్‌వాడి బాట" కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 13 నుంచి 19 వరకు జిల్లాలోని ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో "అమ్మ మాట – అంగన్‌వాడి బాట" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను అంగన్‌వాడి కేంద్రాల్లో నమోదు చేయించి, వారికి నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలు అందేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కమిటీ సభ్యులు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అంగన్‌వాడి కేంద్రాల బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు.అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సా యి శివాని, జిల్లా సంక్షేమ అధికారి ఎస్. జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం : యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** మహబూబ్‌నగర్ నగరంలోని బైపాస్ రోడ్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్య ఎంతో అవసరమైందని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన విద్యా అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యాసంస్థలు విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ప్రతిభను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి విద్యాసంస్థలు మహబూబ్‌నగర్ విద్యా రంగానికి కొత్త దిశను చూపించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఆధునిక బోధనా విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, సహపాఠ్య కార్యక్రమాల ద్వారా సమగ్ర విద్యను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహా రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, పాఠశాల డైరెక్టర్లు రవి నాయక్, నర్సింహ, మనోహర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన టమాటా ధర.. కిలో రూ.50!

- వారపు సంతలో పెరిగిన కూరగాయల ధరలు



**చిన్నంబావి,జూన్ 18 (ప్రజాజ్యోతి )** చిన్నంబావి మండల కేంద్రంలోని వారం సంతలో గురువారం కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా టమాటా ధర ఒక్కసారిగా పెరిగి కిలో రూ.50 పలికింది. సాధారణంగా తక్కువ ధరకు లభించే టమాటా ధర పెరగడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టమాటాతో పాటు పచ్చిమిర్చి, వంకాయ, బెండకాయ, బీరకాయ, దొండకాయ తదితర కూరగాయల ధరలు కూడా కిలో రూ.60కు పైగా విక్రయి స్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావం, మార్కెట్కు సరుకు తక్కువగా రావడం వల్ల ధరలు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు. ధరలు పెరగడంతో కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు.

## పాలమూరు రూరల్ పోలీస్ స్టేషన్ సి ఐ ని సస్పెండ్ చేయాలిరఘువీర్ యాదవ్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 18 (ప్రజా జ్యోతి)** మూడు రోజులుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి మహబూబ్నగర్ స్థానిక న్యాయవాది గాంధీ నాయక్ పట్ల చట్ట విరుద్ధంగా కోర్టు ముందస్తు అనుమతి లేకుండా కేసు బుక్ చేసి వేధింపులకు గురి చేస్తున్న మహబూబ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ గాంధీనీ వెంటనే సస్పెండ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకొవాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మహబూబ్నగర్ స్థానిక యువ న్యాయవాది నరేందర్ నాయక్ కు న్యాయం చేయాలనిఅన్నారు. ఎన్నో ఏళ్లుగా నిరంతర ఉద్యమాలు చేసి సాధించుకున్న అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లోకి జూన్ 1 నుండి వచ్చిన 20 రోజుల లోగానే చట్టాన్ని చట్టపు నియమాలను తుంగలో తొక్కి కోర్టు అనుమతి లేకుండానే మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువ న్యాయవాదికి వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ ఇష్యూ చేసి న్యాయవాదినీ మానసిక సంక్షోభానికి గురి చేశారని అన్నారు. సిఐ గాంధీనీ వెంటనే సస్పెండ్ చేసి ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపించి అందుకు కారకులైన అతని సబర్డినేట్ ఎస్సైలపై కూడా చట్టపర మైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మొహరం పండుగను శాంతియుతంగా నిర్వహించాలి:టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు





**నారాయణపేట ప్రతినిధి జూన్ 18 (ప్రజా జ్యోతి)**మొహరం పండుగ సందర్భంగా జిల్లా కేంద్ర లోని బీబీ దర్గా, మక్కా మసీదు పీర్ల చావడీల వద్ద బందోబస్తు ఏర్పాట్లను టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు. పీర్లను ఏర్పాటు చేస్తున్న ఆర్గనైజర్లు, కమిటీ సభ్యులకు భద్రతా పరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మొహరం పండుగను భక్తి శ్రద్ధలతో పాటు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పీర్ల ఊరేగింపులు, మతపరమైన కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అలాగే నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు, యువకులు ఎలాంటి వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని తెలిపారు.పండుగ సమయంలో మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యల ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సహకారంతో మొహరం పండుగను విజయవంతంగా నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది, పీర్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నమో యువ కాన్‌క్లేవ్ పోస్టర్ ఆవిష్కరణ

- **జూన్ 20న వనపర్తిలో జిల్లా స్థాయి నమో యువ కాన్‌క్లేవ్**
- **యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**
- **బీజేపీ నాయకుల పిలుపు**

**వనపర్తి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** యువ మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వనపర్తి బీజేపీ జిల్లా కార్యాలయంలో "నమో యువ కాన్‌క్లేవ్" కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లవోతుల అరవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణతో పాటు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుప్పల్లి నారాయణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా దేశం సాధించిన అభివృద్ధి, సుశాసనం, యువత సాధికారత అంశాలను జనరేషన్–జెడ్ యువతకు చేరవేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడం, స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, సాంకేతిక రంగాల్లో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించడం, వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్రను మరింత పెంపొందించడం, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించడం ఈ కాన్‌క్లేవ్ ముఖ్య లక్ష్యాలని పేర్కొన్నారు. యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లవోతుల అరవింద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల విజయవంతమైన పాలన నేపథ్యంలో రాష్ట్ర యువ మోర్చా ఆధ్వర్యంలో జూన్ 20న శనివారం ఉదయం 10 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలో నమో యువ కాన్‌క్లేవ్ జిల్లా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆగపోగు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, పట్టణ నాయకులు గోపీనాథ్, యువ మోర్చా నాయకులు వెంకటేష్ నాయక్, చిలుక నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికలు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

- **జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి**



**మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బాలికా విద్య, కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ బాలబాలికల పుట్టుక నిష్పత్తిలో, అక్షరాస్యత శాతంలో ఇప్పటికీ వ్యత్యాసాలు ఉన్నందున ప్రభుత్వం బాలిక విద్యను ప్రోత్సహించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోందన్నారు. విద్యార్థినులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏ పనినైనా ఇష్టపడి చేస్తేనే అందులో విజయం సాధించగలమని, ఇతరుల సూచనల మేరకు కాకుండా తమ ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీలు మాత్రమే సరిపోవని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. టెక్నాలజీ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, తాజా పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో అధిగమించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుత్సాహానికి లోనుకావద్దని విద్యార్థినులకు సూచించారు. ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన బోధనతో పాటు భద్రత, రక్షణ కలిగిన వాతావరణంలో విద్య అందిస్తున్నామని చెప్పారు.విద్యార్థినులు తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. లింగ వివక్షతను ఖండిస్తూ, బాలికల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, ప్రయోగశాల, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న విద్యా వాతావరణం, విద్యార్థినులు సాధించిన ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ స్పెషల్ ఆఫీసర్, సీఆర్‌టీలను, పీజీ సీఆర్‌టలీను అభినందించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జీఈసీఓ అస్రా ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్, ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీలతో క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు




**మహబూబ్ నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** క్యాన్సర్ చికిత్స రంగంలో గత దశాబ్ద కాలంగా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, రోబోటిక్ సర్జరీ మరియు ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ వంటి ఆధునిక సాంకేతికతలు రోగులకు మరింత సురక్షితమైన, సమర్థవంతమైన చికిత్సను అందిస్తున్నాయని డా. రాజేష్ గౌడ్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో క్యాన్సర్ శస్త్రచికిత్సల ప్రధాన లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాగా, ప్రస్తుతం రోగికి మెరుగైన జీవన నాణ్యతను అందిస్తూ పూర్తి నయం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్‌లోరోబోటిక్ శస్త్రచికిత్సలో హై–డెఫినిషన్ 3డీ విజన్, ట్రెమర్–ఫ్రీ ఇన్‌స్ట్రుమెంట్స్, మానవ చేతి కదలికలను అనుకరించే ప్రత్యేక పరికరాల సహాయంతో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను ఖచ్చితత్వంతో నిర్వహించవచ్చన్నారు. పెద్ద కోతలు లేకుండా కేవలం 8 మిల్లీమీటర్ల చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స చేయడం వల్ల రోగులకు తక్కువ నొప్పి, తక్కువ రక్తనష్టం, చిన్న మచ్చలు, వేగవంతమైన కోలుకునే అవకాశం ఉంటుందని వివరించారు. మహిళల క్యాన్సర్లలో, ముఖ్యంగా గర్భాశయ మరియు అండాశయ క్యాన్సర్ల చికిత్సలో రోబోటిక్ సర్జరీ అత్యుత్తమ ఫలితాలను ఇస్తోందన్నారు. రాడికల్ హిస్టరెక్టమీ, లింఫ్ నోడ్ డిసెక్షన్ వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను సురక్షితంగా నిర్వహించవచ్చని తెలిపారు. గతంలో నాలుగు నుంచి ఐదు రోజులపాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చేదని, ప్రస్తుతం చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయగలుగుతున్నామని చెప్పారు.రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీ కొత్త అవకాశాలను తెరచిందన్నారు. ప్రత్యేక డై సహాయంతో క్యాన్సర్ ప్రభావితమైన సెంటినెల్ లింఫ్ నోడ్స్‌ను గుర్తించి, అవసరమైన వాటిని మాత్రమే తొలగించవచ్చని వివరించారు. దీని వల్ల చేతి వాపు, నొప్పి, ఇతర సమస్యలు గణనీయంగా తగ్గి రోగుల జీవన నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రోస్టేట్, బ్లాడర్, కిడ్నీ, అడ్రినల్ ట్యూమర్ల చికిత్సలో కూడా రోబోటిక్ టెక్నాలజీ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా ప్రోస్టేట్, బ్లాడర్ క్యాన్సర్లలో నరాలను కాపాడే విధంగా శస్త్రచికిత్స నిర్వహించడం ద్వారా మూత్ర నియంత్రణ, ఇతర శారీరక విధులను మెరుగ్గా సంరక్షించవచ్చని తెలిపారు.కిడ్నీ క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ ద్వారా ట్యూమర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి మిగిలిన ఆరోగ్యకరమైన కిడ్నీని కాపాడే 'పార్షియల్ నెఫ్రెక్టమీ' ఎక్కువగా చేయగలుగుతున్నామని, దీంతో పూర్తి కిడ్నీ తొలగించాల్సిన అవసరం తగ్గి క్యాన్సర్ నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని డా. రాజేష్ గౌడ్ వివరించారు.

## పార్కుల అభివృద్ధి, విద్యార్థినుల సంక్షేమంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

- **విద్యార్థినులతో ముఖాముఖి.. వసతులపై ఆరా తీసిన కలెక్టర్**
- **ప్రజలకు ఉపయోగపడేలా పార్కులను తీర్చిదిద్దాలని అధికారులకు సూచన**





**వనపర్తి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పార్కులను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని వెంగల్‌రావు కాలనీలో గల మున్సిపల్ పార్కును కలెక్టర్ సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ముఖ్యంగా చిన్నారులు ఆడుకునే ప్రదేశాన్ని తనిఖీ చేసి పార్కు అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు పార్కులో ఓపెన్ జిమ్, చిన్నారుల కోసం కొత్త ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని కోరగా, త్వరలోనే వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పార్కును మరింత అందంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అనంతరం భగీరథ కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల వ్యవసాయ డిగ్రీ కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రాంగణం, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి విద్యార్థినులతో నేరుగా మాట్లాడారు. కళాశాల, హాస్టల్‌లో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. పాత క్యాంపస్‌తో పోలిస్తే కొత్త కళాశాల భవనంలో మెరుగైన వసతులు అందుతున్నాయని విద్యార్థినులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని, విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, 27వ వార్డు కౌన్సిలర్ జంగిడి సరిత రవి యాదవ్, 28వ వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్





**నారాయణపేట ప్రతినిధి జూన్ 18 (ప్రజాజ్యోతి)** నారాయణ పేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ రేంజ్ అధికారి కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ప్రారంభించారు. కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎక్లాస్ పూర్ ఏకో పార్కు సందర్శన కోసం ఏర్పాటు చేసిన సఫారీ వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏక్లాస్‌పూర్ ఎకో పార్క్ నారాయణ పేట పట్టణం నుంచి సుమారు 4 కిలో మీటర్ల దూరంలో, నారాయణపేట రేంజ్ పరిధిలోని మీనాస్‌పూర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో నెలకొని ఉందనీ తెలిపారు. పర్యావరణ పర్యాటకం, పర్యావరణ విద్య, జీవవైవిధ్య పరిరక్షణ మరియు ప్రకృతి ఆధారిత వినోదాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ఎకో పార్క్‌ను సుమారు 88 హెక్టార్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేయడం జరిగిందని, ఈ పార్కులో సందర్శకుల కోసం వాకింగ్ ట్రాక్‌లు, గెజిబోలు, తాగునీటి సౌకర్యాలు, కూర్చునే ఏర్పాట్లు, సుందరమైన మొక్కల పెంపకం మరియు పర్యావరణ అవగాహన మౌలిక సదుపాయాలు వంటి సౌకర్యాలు కల్పించబడ్డాయన్నారు. ఈ పార్కులో బటర్‌ఫ్లై థీమ్ పార్క్, నక్షత్ర వనం, రాశి వనం, పర్యావరణ విద్యా కేంద్రం, యోగా కేంద్రం, ఇంకా వివిధ పర్యావరణ అనుకూల వినోద ప్రదేశాలతో సహా అనేక ఆకర్షణీయమైన థీమ్ పార్కులు మరియు ప్రకృతి వివరణ సౌకర్యాలు ఉన్నాయన్నారు. సందర్శకులు అటవీ ప్రకృతి దృశ్యాల యొక్క విశాలమైన వీక్షణలను ఆస్వాదించడానికి, వన్య ప్రాణులను మరియు సహజ దృశ్యాలను గమనించడానికి వీలుగా వ్యూహాత్మక ప్రదేశాలలో అనేక వాచ్ టవర్లు మరియు వీక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని ఆమె తెలిపారు. ఈ ఎకో పార్క్‌లోని ప్రధాన ఆకర్షణలలో ఒకటి, అటవీ ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ నర్సప్ప స్వామి ఆలయాన్నీ సంవత్సరం పొడవునా పెద్ద సంఖ్యలో భక్తులు, పర్యాటకులు సందర్శిస్తారన్నారు. ప్రకృతి ప్రేమికులకు, విద్యార్థులకు, యాత్రికులకు, మరియు సహజ వాతావరణంలో వినోదం కోరుకునే కుటుంబాలకు ఈ పార్క్ ఒక ముఖ్యమైన గమ్యస్థానంగా మారిందనీ చెప్పారు. 77వ వనమహోత్సవం కార్యక్రమంలో గురువారం ఎకో పార్క్‌లో పర్యావరణ పర్యాటక కార్యకలాపాలను సులభతరం చేయడానికి మరియు సందర్శకుల అనుభవాన్ని మెరుగుపరచడానికి ఒక జంగిల్ సఫారీ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సఫారీ వాహనం ద్వారా సందర్శకులు అటవీ పర్యావరణ వ్యవస్థను అన్వేషించడం, జీవవైవిధ్యాన్ని ఆస్వాదించడం, అలాగే అటవీ సంరక్షణ మరియు వన్యప్రాణుల రక్షణపై మరింత అవగాహన కల్పించుకోవడం వంటివి చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఏక్లాస్‌పూర్ ఎకో పార్క్ అభివృద్ధి అనేది పర్యావరణ పరిరక్షణ, ప్రజలలో అవగాహన, పర్యావరణ పర్యాటక ప్రోత్సాహం, మరియు ప్రజలకు ప్రకృతి ఆధారిత వినోద అవకాశాలను అందించడం పట్ల తెలంగాణ అటవీ శాఖ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందనీ డీ ఎఫ్ వో తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఎఫ్.ఓ శివ్ ఆశిస్ సింగ్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డివిజనల్ ఫారెస్ట్ అధికారి గణేష్, ఎఫ్.ఆర్.ఓ కమలోద్దిన్, స్పెషల్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్స్, సింగారం సర్పంచి నాగిరెడ్డి, అటవీ శాఖ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి కార్యకర్తలను కలుపుకొని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం న్ శివకుమార్ రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి జూన్ 18 (ప్రజా జ్యోతి)** నారాయణపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా కోట్ల రవీందర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడిగా వెంకటేష్ గౌడ్ పదవి ల పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజల్లోకి చేరవేసే బాధ్యతను బుజాస్కందాలపై వేసుకొని ప్రజలకు వివరించాలని అన్నారు, అలాగే పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని అలాంటి వారిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ దినదిన అభివృద్ధి కి కృషి చేయాలని వారిని సూచించారు, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు, కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి డైరెక్టర్ శరణప్ప, వ్యవసాయ మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్ లతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# హామీలు మరచి ప్రజలను అణచివేస్తున్నా ప్రజాపాలన ప్రభుత్వం

- ఉద్యోగం ప్రభుత్వ పాఠశాలలో
- ప్రభుత్వ ఉద్యోగి పిల్లలు మాత్రం ప్రైవేట్ స్కూల్లో
- మధ్యతరగతి పిల్లలు ఎక్కడ
- ప్రభుత్వ ఉద్యోగి పిల్లలు ప్రభుత్వ బడిలో చదవాలి
- జీతాలు తీసుకోవడానికి ప్రభుత్వ బడి కావాలి
- వారి పిల్లలకు ప్రైవేటు బడిలో చదువుకోవాలి
- బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య










**కొల్లాపూర్ జూన్ 18 ప్రజా జ్యోతి** రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి ప్రతి మీటింగ్ బహిరంగ సభలో ప్రభుత్వ పాఠశాలల గురించి గొప్పగా చెబుతుంటారు కదా, కార్పొరేట్ స్థాయికి ఏమాత్రం తీసిపోని రీతిలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అత్యధిక వసతులతో ప్రభుత్వ పాఠశాలలో ప్రతి గ్రామంలో ఉండాలని గొప్పగా బహిరంగ సభలో ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రులు మాట్లాడుతారు. ప్రభుత్వ పాఠశాలలు అనగానే తక్కువగా భావించే విధంగా అందరి మదిలో నెలకొన్న అనుమానం గ్రామాలలో ప్రజానీకానికి ఉంది. అలాంటి అపనమ్మకాలను పోగొట్టాలి అంటే మొదలు ప్రభుత్వాలు చేయవలసినది ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూ జీతాలు తీసుకుంటున్న టీచర్ల వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి, అప్పుడే మధ్యతరగతి కుటుంబం పిల్లవాడు ప్రభుత్వ ఉద్యోగి పిల్లవాడు ఇద్దరు సమానంగా కలిసి ఒకే బడిలో చదువుతారు. అలా జరగాలి అంటే ప్రభుత్వము ప్రైవేట్ పాఠశాలలకు పర్మిషన్లు ఇవ్వకూడదని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల తరపున రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారింగి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులకు కుటుంబాలలో ఆత్మవిశ్వాసం ప్రభుత్వ ఉద్యోగులు పూర్తి భరోసా కల్పించి మోటివేషన్ చేసే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగి తీసుకోవాలి. ప్రభుత్వ బడిలో చదివితే డాక్టర్లు లాయర్లు ఇంజనీర్లు ఐఏఎస్ ఐపీఎస్ లు ఇలా అన్ని శాఖలో ప్రభుత్వ ఉద్యోగం వస్తది అన్న నమ్మకం ఆలోచన పాఠశాలల వైపున పిల్లలను ఆకర్షించే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తల్లిదండ్రుల తరుపున భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభివృద్ధి అంటే అద్దాల మేడల్లో రంగుల గోడల్లో కాదు తెలంగాణ సంస్కృతి భవిష్యత్తు పల్లెల పాఠశాలల తరగతి గదుల గోడల పైన ఉండాలి.అనంతరం కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాల ప్రజలకు ప్రజాపాలన ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ప్రచారంలో కాంగ్రెస్ చెప్పిందేమిటి అధికారంలోకి వచ్చాక చేస్తున్నది ఏమిటి, తెలంగాణలో రెండు సంవత్సరాల ఆరు నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు గంగలో కలిపారు.నియోజకవర్గంలో అక్రమాల్లో ప్రభుత్వ పెద్దలు ప్రయోజనాలు స్వార్థపూరిత ప్రయోజనాలకు మితిమీది పోతున్నాయి నియంత్రించవలసిన ఉన్నత అధికార యంత్రాంగం పెద్దల ఒత్తిడిలకు లొంగిపోతున్నది. కార్పొరేట్ కంపెనీలు బడా పరిశ్రమకు రేతలు అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకులకు భూములను అప్పన్నంగా అప్పగించడానికి ఏకంగా ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ అవతారం ఎత్తింది. ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కుతున్న ప్రభుత్వాలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు మా భూములు మాకేనని మరల వాడుతున్న వారికి మద్దతుగా నిలిచేది పోయి వారిపై నివేదింపులకు పాల్పడుతున్న ప్రజా పాలన ప్రభుత్వం కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రభుత్వ కార్యాలయం ఆఫీసులో గ్రామాలలో ఉన్న సమస్యలు అధికారంలో ఉన్న లీడర్లు ప్రజల పనులు చేసే బాధ్యత ఉన్నది, కాబట్టి మోసాలు చేసే పనిలో ప్రజా పాలన ప్రభుత్వం ముందు ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొల్లాపూర్ లో నిరుద్యోగులకు పరిశ్రమలు కల్పిస్తా మని నిరుద్యోగులకు లేనిపోని ఆశలు కల్పిస్తున్న ప్రజా పాలన ప్రభుత్వ. నిజానికి నిరుద్యోగులకు మీరు చేయాలి అనుకుంటే డిగ్రీలు పేజీలు చదివి ఉన్న నిరుద్యోగులు కొల్లాపూర్ తాలూకాలో వేల మంది ఉన్నారు, అనంతరం సోమశిలకు ముఖ్యమంత్రి వచ్చినప్పుడు నిరుద్యోగుల గురించి స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు ఎందుకు మాట్లాడలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## కోటి మంది మహిళలును కోటీశ్వరు లుగా చేయడం ఏమో గాని... మహిళా సమైక్య భవనా లను ప్రారంభించండి

- భారతీయ జనతా పార్టీ సింగోటం గ్రామ ఉప సర్పంచ్ తమటం సాయికృష్ణ గౌడ్



**కొల్లాపూర్ జూన్ 18 ప్రజాజ్యోతి** కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఆర్డిఓ ఆఫీసు వెనకాల మహిళా సమాఖ్య భవనము అసంపూర్తిగా ఉన్న భవనము త్వరగా పనులు పూర్తి చేసి ప్రారంభించాలని కొల్లాపూర్ భారతీయ జనతా పార్టీ తరుపున ప్రజా పాలన ప్రభుత్వానికి డిమాండ్.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరు లను చేస్తాను అని పేపర్ ప్రకటన ద్వారా సోషల్ మీడియా ద్వారా చెప్పుకోవడమే తప్ప, అది చేతులు పనులు చేసి కాగితాల రూపంలో అమలు కావడం లేదు. కొల్లాపూర్ లోని ఆర్డిఓ ఆఫీస్ వెనుక భాగంలో కొల్లాపూర్ మండల మహిళా సమైక్య భవనము 2010 సంవత్సరంలో రాష్ట్రమంత్రి పౌర సంబంధాల శాఖ మంత్రిగా పనిచేశారు అప్పుడు ఇప్పుడు కొల్లాపూర్ కు ప్రాతినిత్యం వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు, 2010 సంవత్సరంలో మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేసిన జూపల్లి. నాటినుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు మహిళా సమైక్య భవనం పరిస్థితి కూడా ఉన్నదని, ప్రజాపాలన ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ నేతలు ధ్వజమెత్తారు, ఎమ్మెల్యే గా జూపల్లి కృష్ణారావు గతంలో మహిళా సమైక్య భవనానికి.లక్షలు శాంక్షన్ చేయించుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు సాయికృష్ణ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళ సమైక్య భవనాన్ని అసంపూర్తిగా వదిలేసి మహిళలను కోటీశ్వరులు చేస్తామంటే ప్రజలు ఎట్లా నమ్ముతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ నేతలు హెచ్చరించారు, మహిళా సమాఖ్య భవనాన్ని త్వరగా పనులు పూర్తి చేయకపోతే కొల్లాపూర్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర రావు. ఇరగ దిండ్ల పరమేష్. కురుమూర్తి నాయక్. రమేష్ యాదవ్. బాలకృష్ణ. వెల్డింగ్ మహేష్ పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌లో తూనికలు, కొలతల తనిఖీలు



**మహబూబ్‌నగర్, జూన్ 18 (ప్రజాజ్యోతి బ్యూరో)** వినియోగదారుల హక్కుల పరిరక్షణ, సరైన తూకాల వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. కూరగాయల మార్కెట్‌లోని మాంసపు దుకాణాలు, మటన్ మార్కెట్, ఫెర్టిలైజర్ మరియు సీడ్స్ షాపులు, అలాగే పలు సూపర్ మార్కెట్లలో తనిఖీలు చేపట్టి అక్కడ వినియోగిస్తున్న త్రాసులను పరిశీలించారు. వినియోగదారులు కొనుగోలు చేసిన మాంసాన్ని వారి సమక్షంలోనే తిరిగి తూకం వేసి బరువును సరిచూసి అవగాహన కల్పించారు. అలాగే మాంసం విక్రేతలకు తూకంలో ఎలాంటి తేడాలు రాకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, నిబంధనలపై సూచనలు చేశారు. మొత్తం 40 త్రాసులను పరిశీలించి వాటి పనితీరును తనిఖీ చేశారు. సీడ్స్, పెస్టిసైడ్స్ దుకాణాల్లో విత్తనాల సంచులు, యూరియా బస్తాలపై పేర్కొన్న నిర్ధారిత బరువులు (25 కిలోలు, 10 కిలోలు తదితరాలు) సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. పలు సూపర్ మార్కెట్లలో నిర్వహించిన తనిఖీల సందర్భంగా నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి రెండు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా తూనికలు, కొలతల అధికారి పి. రవీందర్‌తో పాటు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మయూరి పార్కులో ఘనంగా వనమహోత్సవం ప్రారంభం



**మహబూబ్ నగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో)** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా ప్రకృతిని కాపాడాలని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మహబూబ్ నగర్ లోని మయూరి పార్క్లో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాన్ని మయూరి పార్కులో ఏర్పాటు చేసిన ఎల్ ఈడీ స్క్రీన్ ద్వారా వీక్షించారు. అనంతరం మయూరి నర్సరిలో మొక్కలు నాటి వనమహోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వనమహోత్సవాన్ని కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజల ఉద్యమంగా మార్చాలని అన్నారు. అడవులపై సామాజిక స్పృహ పెంపొందించాల్సిన అవసరం ఉందని, ప్రకృతి సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో ఒక రోజు నిర్ణయించి లక్ష మొక్కలను ఒకే రోజు నాటేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామ స్థాయిలో సర్పంచులు, వార్డు సభ్యులు, పట్టణ ప్రాంతాల్లో కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ లతో పాటు 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల్లోనూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించవచ్చన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. మయూరి పార్కును రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే వెల్లడించారు. హైదరాబాద్ నుంచి గంట నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే అనువైన ప్రదేశంగా ఉన్న మయూరి పార్కును విస్తృతంగా ప్రచారం చేసి రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్క అయినా నాటాలనే సంకల్పంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం చేపట్టే మొక్కల నాటే కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని, ముఖ్యంగా పిల్లలు తమ పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో ఒక మొక్క నాటే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. మయూరి పార్కు జిల్లాలోని ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశమని, దీనిని మరింత సుందరంగా తీర్చిదిద్ది ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దరావత్ జానకి, గుమ్మాల మమత , శివాల రాంబాబు, లక్ష్మణ్ యాదవ్, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సాయి శివాని, శివ ఆశీష్ సింగ్, కార్పొరేటర్లు, అధికారులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రి ప్రైమరి దరఖాస్తులు రేపటివరకు పొడిగింపు : మండల ఎంఈఓ



**కొల్లాపూర్ జూన్ 18 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ మండల పరిధిలోని ఎం పీ పి ఎస్ సింగోటం చుక్కయపల్లి మరియు గేమ్యా నాయక్ తండ ఈ పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఆయాల కోసం దరఖాస్తు పొడిగింపు.అలాగే పెంట్లవెల్లి మండలంలోని ఎంపీపీ ఎస్ కోట పాఠశాల ఈ రెండు మండలాలలో అప్లై చేయాలనుకుంటున్నా విద్యార్థులు వారు ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కలిగిన బోనఫైండ్లు, మెమోసు, క్యాస్ట్, ఆధార్ కార్డు, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, ప్రీ ప్రైమరీకి సంబంధించిన ట్రైనింగ్ సర్టిఫికెట్స్, ఒరిజినల్ చూయించి, జిరాక్స్ కాపీ పై అటాచ్ స్టేషన్ చేయించి కొల్లాపూర్ మండలానికి సంబంధించిన ఎం ఆర్ సి కొల్లాపూర్ యందు, పెంట్లవెల్లి మండలానికి సంబంధించిన ఎం ఆర్ సి పెంట్లవెల్లి యందు ఈనెల 19 వ తేదీ వర కు ఇవ్వగలరు .స్థానిక ఆవాస ప్రాంతానికి చెందిన వారికి మొదటి ప్రాధాన్యత లభించును స్థానికులు లేనిపక్షంలో స్థానిక గ్రామపంచాయతీ అభ్యర్థులకు, తదుపరి అదే మండలానికి చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పించబడును తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాల్లోనే పిల్లలను చేర్పించాలి



**కొల్లాపూర్ జూన్ 18 ప్రజా జ్యోతి** నిరుపేద కుటుంబాలు అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా పిల్లలను ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల్లోనే చేర్పించాలని మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మున్సిపల్ కౌన్సిలర్ జూపల్లి అన్వర్ సూచించారు. గురువారం రోజు కొల్లాపూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ ఒకటో సెంటర్లో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మాట్లాడుతూ, చిన్నారులను సంపూర్ణ నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ కౌన్సిలర్ జూపల్లి అన్వర్ మాట్లాడుతూ. పిల్లలే నిరుపేద కుటుంబాల నిజమైన ఆస్తి అని అన్నారు అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం,అన్నప్రాసన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారూ. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు చిన్నారులు ఉన్నారు.

## వనమహోత్సవానికి ఘన శ్రీకారం

– వనపర్తి జిల్లాలో 24 లక్షల మొక్కల లక్ష్యం – పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: డాక్టర్ జి. చిన్నారెడ్డి – తావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేది మొక్కలే: కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని ఎకో పార్క్‌లో గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ జి. చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారని, అదే స్ఫూర్తితో జిల్లాలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 16 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా, వనపర్తి జిల్లాకు 24 లక్షల మొక్కల లక్ష్యాన్ని కేటాయించినట్లు వెల్లడించారు. ప్రకృతి సమతుల్యతకు చెట్లు ఎంతో అవసరమని, ప్రస్తుతం 24 శాతం ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. మంచి వర్షాలు కురవాలంటే విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు తమ పేర్లపై మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, జిల్లాకు నిర్దేశించిన 24 లక్షల మొక్కల లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్, జెడ్పీ సీఈవో యాదయ్య, కౌన్సిలర్ మహేశ్వరి, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.